రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త





నెంబర్ ప్లేట్ నిబంధనల ఉల్లంఘనపై

# స్పెషల్ డ్రైవ్..

## -3,325 వాహనాలు సీజ్
## -జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** జిల్లాలో సరైన నెంబర్ ప్లేట్లు లేని, టాంపరింగ్ చేయబడిన, అక్రమ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత నెలలో 3,325 వాహనాల ు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రత, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని మూడు సబ్-డివిజన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాల ు పరిశీలిస్తే, పరిగి సబ్-డివిజన్‌లో అత్యధికంగా 1,843 వాహనాల ు సీజ్ చేయగా, ఇందులో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 575 వాహనాలు, చన్‌గోముల్‌లో 512, కుల్కచర్లలో 204, దోమలో 189, బొంరాస్‌పేటలో 158, దౌల్తాబాద్‌లో 69, దుద్యాల్‌లో 73 వాహనాలు ఉన్నాయి. వికారాబాద్ సబ్-డివిజన్‌లో మొత్తం 1,085 వాహనాలు సీజ్ చేయగా, వీటిలో వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో 639 వాహనాలు, కోట్పల్లిలో 84, బంట్వారంలో 87, ధారూర్‌లో 69, నవాబ్‌పేట్‌లో 67, మార్పల్లిలో 65, మోమిన్‌పేట్‌లో 74 వాహనాలు ఉన్నాయి. తాండూర్ సబ్-డివిజన్‌లో 397 వాహనాలు సీజ్ చేయగా, వీటిలో కరన్‌కోట్‌లో 130, తాండూర్‌లో 119, బషీరాబాద్‌లో 99, పెద్దేముల్‌లో 44, మరియు యాలాల్‌లో 5 వాహనాలు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి వాహనదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అ నుగుణంగా సరైన నెంబర్ ప్లేట్ ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లు ప్రతి నెలా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతాయని తెలిపారు.

# జననేత ప్రియదర్శినికి జేజేలు






జనరంజక పాలనతో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న నాయకురాలు ఇందిరమ్మ. పాలన అంటే.. ఇందిరమ్మ రాజ్యంలా ఉండాలన్నంతగా గుర్తింపు పొందారు. బలమైన నేతగా ప్రత్యర్థి పార్టీలకు వణుకు పుట్టించారు. తన చివరి రక్తపు బొట్టు కూడా దేశానికే అంకితం చేసిన ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాయి. పట్టణాలలో, గ్రామాల్లో ఇందిరమ్మ విగ్రహాలకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె పేదలకు సేవలను కొనియాడారు.




**వికారాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** ఆడబిడ్డలకు సారెగా..ఇందిరమ్మ చీరల పంపిణీకి జిల్లాలో రంగం సిద్ధమవుతోంది. బుధవారం రాజధానిలో సచివాలయం నుంచి సిఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణిపై జిల్లా కలెక్టరు, మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సిఎం ఆదేశాల మేరకు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జిల్లాలో చీరల పంపిణీకి మహిళలను ఎంపిక చేయటంలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్‌ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టిల పరిధిలో 2,680 సంఘాలు ఉండగా..27,800 సభ్యులు ఉన్నారు. ఇక జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో 15,711 సంఘాలు ఉండగా.. లక్ష 63వేల 955 మంది మహిళలు ఉన్నారు. అయితే మహిళా సంఘాలను విస్తరించి బలోపేతం చేయటానికి ప్రభుత్వం అన్ని రాకాలుగా చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించనున్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టటానికి చర్యలు తీసుకోనున్నామని అధికార వర్గాలు తెలిపాయి. పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టటానికి రంగం సిద్ధం చేస్తున్నామని వివరించారు. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టనున్నారు. మహిళలకు పెద్దపీట వేసి వారికి ఆర్థిక స్వావలంబనం కల్పిచటానికి మహిళా సమాఖ్య కోసం ఇందిరమ్మ క్యాంటీ న్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అధికారులు వివరించారు. ఆన్‌లైన్ మార్కెట్ కోసం అమెజాన్‌తో ప్రభుత్వం సంప్రదింపులు చేస్తోందని.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లాలో దాదాపు 2 లక్షల మందికి చీరలు పంపిణీ చేయనున్నామని వివరించారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపాల్టీల్లో 27,800, గ్రామ పంచాయతీల్లో 1.65 లక్షల మందికి పంపిణీ ఏర్పాట్లు**

**ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకుని వచ్చేనెల 9 వరకూ నిర్వహణ**

**పండుగ వాతావరణంలో చీరెల పంపిణీకి సన్నాహాలు**

**మండల, గ్రామ స్థాయిలో కమిటీల నియామకం పారదర్శకంగా నిర్వహణకు మహిళ అక్విటెన్స్, ఫేషియల్ రికగ్నిషన్ నమోదు**



అందెశ్రీకి కుటుంబాన్ని ఓదార్చి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్

# అందెశ్రీ లేని లోటు ఎప్పటికీ తీరదు

## మంత్రి లక్ష్మణ్‌కుమార్

**ఘట్‌కేసర్, నవంబరు 19, ప్రభాతవార్త:** కవి, రచయిత అందెశ్రీ లేని లోటు తెలంగాణ ప్రజలకు ఎప్పటికి తీరనిదని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ఘట‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్ కేపాల్‌లోని డిజిఆర్ కన్వెన్షన్‌హాలులో బుధవారం రచయిత, గాయకుడు అందెశ్రీ సంతాపసభ నిర్వహించారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీనివాసరాజు, శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరామ్, సమాచార కమిషనర్ అయోధ్యరెడ్డి, సినీనిర్మాత బి.నర్సింగ్రావు, సినినటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రచయితలు, కవులు, కళాకారులు, గాయకులు, జర్నలిస్టులు, అందెశ్రీ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు వచ్చి అందెశ్రీ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ అందెశ్రీ కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన అందించిన తెలంగాణ ఉద్యమం గీతాలు, సాహిత్యం, పల్లెపాటలు, సినిమాపాటల గొప్పదనాన్ని అందరూ గుర్తు చేసుకున్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకురాలు విమలక్క అందెశ్రీ రాసిన పాటలను ఆయనపై గీతాలను వినిపించారు. అందెశ్రీ రాసిన 'మాయమైపోతున్నడమ్మా' పాటను అరుణోదయ నిర్మల పాడగా ఆడియాను ఎమ్మెల్సీ కోదండరామ్ ఆవిష్కరించారు. అందెశ్రీ జోహార్లు అనే నినాదాలతో హోరెత్తించారు. కళాకారులు అందెశ్రీతో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. అందెశ్రీ భార్య, కుమారుడు, కూతుళ్లు వచ్చి అందెశ్రీ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అందెశ్రీ కుమారుడు దత్తసాయి సంతాపసభలో మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, నిర్వహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా మిత్ర రక్తనిధి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 31 మంది దాతలు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర స్పీడ్ కంట్రోల్ ప్లీజ్..



**మృత్యు పిలుపులుగా కేశవరం మలుపులు**

**దూకుడుతో తరచు వాహనాల ఢీ**

**ప్రాణాలు పోతున్నా నియంత్రణ చర్యలు లేవ్**

**స్పీడ్ బ్రేకర్, హెచ్చరిక బోర్డు ఏర్పాటుకు డిమాండ్**

**శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త :** మూడు చింతలపల్లి మండలం కేశవరం ప్రధాన రహదారి మార్గం ప్రమాదకరంగా మారింది. స్థానిక బస్టాప్ వద్ద ఉన్న మూల మలుపు వద్ద తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనాల అతివేగం కారణంగా పాదచారులు రోడ్డు దాటాలంటే భయపడుతన్నారు. శామీర్‌పేట మండలం రాజీవ్‌రహదారి అలియాబాద్ చౌరస్తా నుంచి లక్ష్మాపూర్ వరకు ఆర్‌అండ్‌బి ప్రధాన రహదారి వెంట నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉంటుంది.

అలియాబాద్-లక్ష్మాపూర్ మెయిన్ రోడ్డు మేడ్చల్-మల్కాజ్‌గిరి, భువనగిరి-యాదాద్రి, సిద్దిపేట్ జిల్లాల్లోని గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది. అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్, జగ్గంగూడ, సంపన్‌బోల్, కేశవరం, నాగిశెట్టిపల్లి, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలకు, అదే విధంగా కొల్తూర్, అనంతారం, నారాయణపూర్, లక్ష్మాపూర్ తండ, లక్ష్మాపూర్ గ్రామాల లింక్‌రోడ్లకు కూడ అనువుగా ఉండటంతో ఆర్‌టిసి బస్సులతోపాటు ప్రైవేటు వాహనాలు అత్యధికంగా ఈ మార్గంలో రాకపోకలు చేస్తాయి. సిద్దిపేట్ జిల్లా ములుగు మండలం కర్కపట్లలో బయోపార్కులు, వివిధ కంపెనీలు ఉండటంతో వందలాది ఉద్యోగులు ఈ రూటులోనే ప్రయాణిస్తారు. కేశవరం గ్రామం బస్టాప్ ఏరియాలో మలుపు వద్ద తరచు వాహనాలు ఢీ కొట్టుకుని ప్రమాదాలు చోటుచేసు కుంటూన్నాయి. పలువురు గాయాలపాలవుతూ ప్రాణాపాయ పరిస్థితుల్లోకి వెళుతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఉన్నాయి. జరుగుతున్నా సబంధిత అధికారులు ప్రమాదల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవడంలేదు. ఇప్పటికైనా మలుపు వద్ద డేంజర్ సిగ్నల్ హెచరిక బోర్డు, సీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కేశవరం గ్రామస్థులు ఆర్‌అండ్‌బి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత ప్రభు త్వంలో మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు మూడు చింతలపల్లి మీదుగా వెళ్లడం కోసం యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయడమే కాకుండా రోడ్డును విస్తరించారు కూడా. కెసిఆర్ కొన్ని ఏళ్లపాటు ఈ మార్గంలోనే ఫామ్‌హౌస్‌కు వెళ్లేవారు. ఆ సందర్భంలో మూడు చింతలపల్లిని మండల కేంద్రంగా చేయటం, మూడు గ్రామాలను దత్తత తీసుకుని వాటి అనుబంధ గ్రామాలు సహా అభివృద్ధి చేయటంలో కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దాంతో అప్పట్లో ఈ మార్గం సిఎం రూట్‌గా ప్రాచుర్యం పొందింది. కేశవరం వద్ద రోడ్డు, జగ్గంగూడ-సంపన్‌బోల్ రహదారి, నాగిశెట్టిపల్లి గ్రామం వద్ద ఉన్న మలుపుల వద్ద తక్షణం ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



# పరిగి అభివృద్దే లక్ష్యం

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి నవంబరు 19 ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నానని, అన్ని గ్రామాలలో మరింత అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంబిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి మార్కెట్ యార్డ్ 1.98 కోట్ల రూపాయలతో మంజూరైన నూతన షెడ్లు, టాయిలెట్స్, సిసి రోడ్ల నిర్మాణాలకు మార్కెటింగ్ పాలక వర్గంతో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టి.ఆర్.ఆర్. మాట్లాడుతూ పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై పలు ప్రతిపాదనలను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావువద్దకు తీసుకెళ్లి రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు.. మార్కెట్ కి వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా షెడ్ల నిర్మాణం, సిసి రోడ్లు టాయిలెట్స్,ను త్వరలో నిర్మిస్తామన్నారు. పంట కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల పంటలు కొనుగోలు చేసేలా చర్యలు ఛేపట్టనున్నట్టు తెలిపారు. హామ్ పథకం ద్వారా పదివేల కోట్ల రూపాయల నిధులతో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు.రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామానికి బీటి రోడ్డు నిర్మిస్తామన్నారు..ఓఆర్ఆర్ నుండి లగచర్ల వరకు రేడియేల్ రోడ్డు మంజూరు అయ్యిందని, ప్రపంచ స్థాయి అత్యున్నత టెక్నాలజీ తో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు..అదేవిధంగా కొద్ది రోఛుల క్రితం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రైతులకు విద్యుత్ సమస్యలను తీర్చడానికి సుమారు 100 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు మూడు విడతలుగా రైతు భరోసా నిధులు మంజూరు చేశారని, పోయిన విడతలో తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేశామిని ఆయన గుర్తు చేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలన్న దృఢ సంకల్పంతో ఉన్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి సహకారంతో చేపడుతామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ సిద్ధాంతి, పార్థసారథి పంతులు, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ , మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మండలాధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### చౌడపూర్‌లో 30 పడకల ఆసుపత్రి

చౌడపూర్ మండల కేంద్రంలో రూ.1 కోటి 43 లక్షలతో 30 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శంకు స్థాపన చేశారు. చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 15వ ఆర్థిక సంఘం నుంచి, కోటి 43 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో 30 పడకల నూతన ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మాణం చేపట్టనున్నట్టు పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని తెలిపారు. మండల పరిసర ప్రజలకు చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని ప్రాథమిక వైద్య సేవల లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించి, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్..వైరస్

**చలి తీవ్రతతో పెరుగుతున్న న్యుమోనియా కేసులు**

**ఆసుపత్రులన్నీ కిటకిట**

**ఊపిరి సమస్యలతో జనం గగ్గోలు**



**హైదరాబాద్,నవంబర్ 19,ప్రభాతవార్త:** చలితీవ్రత పెరగడంతో న్యూమోనియాతో వణికి పోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పదిమందిలో కనీసం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. ప్రభుత్వ పరంగా వైద్యసేవలు అతంత మాత్రమే కావడంతో పేదలు బాధితులవుతున్నారు. దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్‌ఫెక్షన్లన్లు , న్యూమోనియా, బ్రాంకైటీస్, ఆస్తమాతోపాటు శ్యాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్ప త్రి నిలోఫర్‌లో కూడా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమారు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ, ఉస్మానియా,ఫీవర్ ఆసు పత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధిబారిన పడేవారి లో పెద్దల్లో మద్యపానం, ధూమపానం, సమాయనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా,చిన్నారుల్లో వ్యాధి నిరోద కశక్తి తక్కువగా ఉండటం వల్ల,టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి, తాగే నీరు ద్వారా వా ్యధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరతుంది. అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

**నాలుగు రకాలుగా సోకే అవకాశం..**

వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరి యల్ నియోనియా,వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూమోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధారణంగా వచ్చేంది. దీని వల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. ఇన్ఫ్లూయిజా ఏ,బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఫంగల్ నియోనియా విషజ్వరం వచ్చినప్పుడు ఫంగస్‌ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయో నియాకు సంబంధించి ఇచ్చే పీవీసీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండగా,మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను అశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5వేల నుంచి 7వేల వరకు ఖర్చవతుంది. చలితీవ్రత పెరగడం,కేసుల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

-ఈకాలంలో పొగమంచు ఎక్కువ. ఫలితంగా గాలిలో కాలుష్యంపైకి పో దు. వాకింగ్‌కు వెళ్ళేవారు దీనిబారి న పడి వివిధ శ్వాసకోశ వ్యాధులకు గురవు తారు. బాగా ఎండవచ్చాక నగకకు వెళ్ళా లి. ఉన్నిదుస్తులు, చేతులకు తొడుగుల, ముక్కు,చెవులు మూసేలా ముసుగుల్లాంటివి ధరించడం వల్ల చల్లధనం నుంచి కాపాడుకోవచ్చు.

# ఇందిరమ్మకు నివాళి

## పలుచోట్ల ఘనంగా జయంతి కార్యక్రమాలు



ఎంపిడివో కార్యాలయంలో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

### ఘనంగా ఉక్కుమనిషి ఇందిరాగాంధీ జయంతి

**కేశంపేట, నవంబరు 19, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో భారత దేశ తొలి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షురాలు గుండె రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరా గాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశారని ఆమె గుర్తు చేశారు.

నేటి యువత, మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మహిళా అధ్యక్షురాలు గుండె రాణి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిప్పి సెట్టి కర్నాకర్, చేదురువల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తాలూకా అధ్యక్షురాలు పిట్టల రజిత ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయ ముదిరాజ్, బీసీ సెల్ కేశంపేట మండల అధ్యక్షుడు రావుల పెంటయ్య ముదిరాజ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోదూరు నర్సింలు, కోదూరు రాములు, తుమ్మల గోపాల్, లక్ష్మయ్య, సురేష్, ప్రకాష్ గౌడ్, ఎండి అమీర్, భాస్కర్ రెడ్డి, నర్సింలు, ఆస్మా మండల మహిళా కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్న నాయకులు

### వీరవనితకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**నందిగామ, నవంబరు 19, ప్రభాతవార్త :** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు బుధవారం నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల రాముల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మాత్మ గాంధీ చౌక్ వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో ద్వార ఎంతోమంది నిరుపేదల జీవితాలకు వెలుగులిచ్చిన మహనీయురాలు ఇందిరా ప్రియదర్శిని జాతికి చేసిన సేవలు కొనియాడదగినవన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్ సి నర్సింలు, సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి, బండారి కృష్ణారెడ్డి, చించేటి కృష్ణ గౌడ్, ఎదురె శ్రీకాంత్ గౌడ్ , బి లింగం గౌడ్, అబ్దుల్ గని, మిర్చి ప్సాదు, శివ్వగల సతీష్, కేశమోని రామచంద్ర, తడకల జంగయ్య తదితరులు ఉన్నారు.

### ఇందిరా గాంధీకి ఘన నివాళి

**చేవెళ్ల, నవంబరు 19, ప్రభాతవార్త :** దళారులను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ రెవెన్యూ పరిధిలోని మార్కెట్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం సీసీఎల్ ద్వారా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు అధ్యక్షతన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఎక్కడ నష్ట పోకుండా ఈ ప్రభుత్వం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల్లో పంటలను అమ్మి లాభాలను ఘడించాలని వారు అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుందన్నారు. అదే విదంగా ప్రైవేటు సంస్థలను అమ్ముకోకుండా ఉన్నప్పుడే ప్రతీ రైతు తన పంపటకు తగిన లాభం వస్తుందని అన్నారు.



ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఈ కార్యక్రమంలో గోనె ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి,, ముడి మ్యాల సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేష్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ పాండు గౌడ్, సర్పంచులు దావల్ గారి గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, సోషల్ మీడియా ఇంచార్జి తల్లారం మాణిక్యం, నాయకులు తదితరులు ఉన్నారు.



ఘట్‌కేసర్‌లో ఇందిరాగాంధీకి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

### ఇందిరాగాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, నవంబరు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో బుధవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతిని నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో వాసవీటవర్స్ ఆవరణ కాంగ్రెస్ జెండా వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌లతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ప్రభుత్వం ఆమె పేరుతో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా క్యాంటీన్ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బాల్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహీముద్దిన్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, కేశవపట్నం అంజనేయులు, శశిధరణ్, బొక్క సత్తిరెడ్డి, విజయ్, నర్సింహ్మారెడ్డి, రాజు, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

**...ఘణాపూర్‌లో ఇందిరాగాంధీకి నివాళులు..**

ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద జరిగిన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశగౌడ్ పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి

**షాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశా సాధనకు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిలు అన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం షాబాద్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదరికం నిర్మూలించేందుకు గరిబ్ హటావో అనే నినాదంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేసిందని తెలిపారు. భూమిలేని నిరుపేదలకు భూమి పంచిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఆమె అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ కొనసాగుతున్న అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్ మాజీ సర్పంచులు కాజామియా పటేల్, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి నాయకులు ప్రతాపరెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సింలు, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, రాహుల్, స్వామి, శ్రీనివాస్, జాంగిర్, రెడ్డి, రమేష్, మహేష్, కిషోర్,శేఖర్, నరేందర్, రఫిక్, రాఘవేందర్, చారి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్ రెడ్డిలు

### ప్రజాసేవకు ప్రేరణగా ఇందిరా గాంధీ

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కడ్తాల్, నవంబరు 19, ప్రభాతవార్త :** దేశ ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహానాయకురాలు ఇందిరా గాంధీ. ఆమె నిర్ణయాలు దేశ చరిత్రను మలిచాయి. సామాజిక న్యాయం, బలమైన భారతానికి ఆమె పునాది వేశారు" అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కడ్తాల్ పట్టణంలో ఆమె ప్రతిమకు పూలమాల అర్పించి సేవలను స్మరించారు. ఇనుమడిలా నిలిచిన ధైర్యసాహస నాయకత్వం నేటికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తదుపరి మైసిగండి గ్రామానికి చెందిన రామావత్ లక్ష్మి వృద్ధాప్యంతో మరణించిన విషయం తెలిసి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బిఖ్య నాయక్, లక్ష్మయ్య, బ్రహ్మాచారి, జహంగీర్ ఆలీ, యాదయ్య గౌడ్, జాంగీర్ బాబా, చందోజీ, బిక్షపతి, యాదగిరి రెడ్డి, శ్రీను, హీరాసింగ్, జాన్య నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోస్ రవి, నరేందర్, క్యామ్ రాజేష్, షాబుద్దీన్ ఇమ్రాన్, కర్రోళ్ల రమేష్, బాను కిరణ్, తులసిరామ్, భరత్ యాదవ్, సోమరాజు సందీప్, శ్రీకాంత్, ఎర్రోళ్ల మహేష్, రమేష్, శ్రీను, రాజు, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మకు నివాళి

**షాద్‌నగర్, నవంబరు 19, ప్రభాతవార్త :** భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో కేశంపెట్ రోడ్డులో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన నేతలు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్. అగ్గనూర్ విశ్వం సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ, మహ్మద్ ఇబ్రహీం,చెంది తిరుపతి రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, గ్రంథాలయం కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, దంగు శ్రీనివాస్ యాదవ్, కరుణాకర్,గంగమోని సత్తయ్య, కత్తి శేఖరాప్ప, వీరశం, ఖదీర్, ఇసాక్,ముబారక్ అలీ ఖాన్, పాషా, మాధవలు యాదవ్,మసూద్ ఖాన్, మురళీ మోహన్(అప్పి)మనీష్,రవి కుమార్ ముదిరాజ్, శ్రీనివాస్, యాదిగిరి యాదవ్, చందు, మహబూబ్ , సాయి, ,తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

### అలియాబాద్‌లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**శామీర్‌పేట్,నవంబరు 19, ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆద్వర్యంలో అలియాబాద్ చౌరస్తాలో బుదవారం భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మూడుచింతలపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి,మాజీ సర్పంచ్‌లు ఏళ్ల మల్లేష్,కంతం క్రిష్ణరెడ్డి,పట్టా బాలనర్సింహ్మా,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మద,అబబనగౌని భాస్కర్‌గౌడ్,చట్లపల్లి నర్సింగ్,తుంటాం యాదగిరి,ముద్దం వీరారెడ్డి,తుంకి స్వామి,కొమ్ము వినోద్,ర్యాకల నాగేష్,గాదె యాదగిరి,బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్ చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఇందిరా గాంధీతోనే పేదరిక నిర్మూలన



సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద**

**కంటోన్మెంట్,నవంబర్ 19 ప్రభాతవార్త:** జమిందారి వ్యవస్థను రద్దు చేసి గరిబి హఠ వో అనే నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలించిన ఒక్కు మహిళా,మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. గణేష్ తెలిపారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరిం చుకొని బుధవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఉన్న ఇంది రా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేశ్‌యా దవ్, బద్రినాథ్ యాదవ్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, చింతల వేణుగోపాల్‌రెడ్డి, నాగినేని సరిత, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లిలో :** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జ యంతిని పురస్కరించుకొని బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ బోయిన్‌పల్లిలోని ఇంది రా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు సాయిబాబా యాదవ్, కరన్ సింగ్, బచన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



బోయిన్‌పల్లిలో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**నెక్లెస్ రోడ్డులో**

**బేగంపేట నవంబరు 19,ప్రభాతవార్త :** దేశానికి ఆనాటి దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ చేసిన సేవలను దేశ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని రాజ్యసభ స భ్యులు అనిల్‌కుమార్ అన్నారు. రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షులు దుండిగల్ల మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు లోని అంబేద్కర్ నగర్ లో ఇందిరాగాంధీ నూతన విగ్రహా న్ని ఏర్పాటు చేసారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఎంపీ అనిల్ ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.మహేష్ కుమార్, నాగరాజు,రఘు ముదిరాజ్,ప్రేమ్‌సాగర్,విశాల్ పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పిస్తున్న ఎంపీ అనిల్‌కుమార్.

**ఖైరతాబాద్ డివిజన్‌లో**

**జూబ్లీహిల్స్, నవంబరు 19, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం టీపీసీసీ కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజ యారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ డివిజన్‌లోని రోటరీ చౌరస్తా, ఐమాక్స్ థియేటర్ వద్ద, నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి ఆమె పూలమా ల వేసి నివాళులు అర్పించారు. అంకతముందు ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పా ర్టీ ముఖ్య నాయకులు ధన్‌రాజ్ రాథోడ్, మోహన్ యాద వ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ విగ్రహం వద్ద విజయారెడ్డి, ధన్‌రాజ్‌రాథోడ్, మోహన్‌యాదవ్ తదితరులు

## బస్సు జాతరకు స్వాగతం పలికిన సిపిఐ నాయకులు



**అత్తాపూర్ నవంబరు 19, ప్రభాతవార్త :** డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున నాయకులు తరలివెళ్లి విజయవంతం చేయాలని పలువురు సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈనెల 15వ తేదిన బాసర నుంచి ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత బస్సు యాత్ర బుధవారం చేవెళ్ల మీదగా రాజేంద్రనగర్ మండలంలోకి చేరుకున్న సందర్భంగా రాజేంద్రనగర్ మండల పార్టీ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశు పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లి ఉల్లి ఖాద్రి , రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి నరేందర్ ప్రసాద్,ప్రజానాట్యమండలి కళాకారుడు ఉప్పలయ్యతో పాటు 16 మంది కళాకారులుకు స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...100 సంవత్సరాల వార్షికోత్సవ సందర్భంగా డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వివిధ దేశాల ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని కావున ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున్న తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు ,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ,రాజేందర్ నగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు రియాజ్ ,జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్ ,కన్నెగారి లక్ష్మి మ్మ, సామి గౌడ్, గండిపేట్ రాజేందర్ నగర్ మండల సహాయ కార్యదర్శి ఎండి షఫీ ,చింతకుంట కార్యదర్శి కాజా ,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య విశ్వవిద్యాలయంలో పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల



**అత్తాపూర్ నవంబరు 19, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 21వ విడత నిధుల విడుదల సందర్భంగా బుధవారం పీవీ నరసింహ రావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయ పరిధి లోని పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ క్యాంపస్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోయంబత్తూరులో జరిగిన దక్షిణ భారత సహజ వ్యవసాయ కార్యక్రమం వేదికగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు నిధులను విడుదల చేసిన ప్రత్యక్ష ప్రసార దృశ్యాలను ,ప్రొఫెసర్లు, రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు. ముఖ్యఅతిథి పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డా.ఎం కిషన్ కుమార్ మాట్లాడుతూ....ప్రధాన మంత్రి కిసాన్ . సమ్మాన్ పథకం రైతుల జీవితాలలో తీసుకువచ్చిన మార్పులను వివరించారు. ఈ పథకం ద్వారా రైతులు పెట్టుబడి ఖర్చులను కొంత వరకు తగ్గించుకోగలుగుతున్నారనీ, సాగు ఖర్చులు తగ్గితే వ్యవసాయ లాభసాటి మారుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసోసియేట్ డీన్ డా డి మాధురి మాట్లాడుతూ, రైతులను సాంకేతికతతో అనుసంధానం చేయడం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించడం ద్వారా రైతులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై మరింత అవగాహన పెంచుకోగలుగుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రైతులు, వ్యవసాయ నిపుణులు మరియు ప్రభుత్వ అధికారుల మధ్య ఒక చక్కటి సమన్వయ వేదికగా ఉపయోగ పడుతుందని విస్తరణ విభాగం అధిపతి డా.సిహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులు వాటి ప్రాముఖ్యత మరియు వివిధ పశుగ్రాసల సాగు యాజమాన్య పద్ధతులను డా.రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి 100

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి


కలెక్టర్‌కు జర్నలిస్టుల సమస్యలను వివరిస్తున్న యూనియన్ నాయకులు

**రంగారెడ్డి అర్బన్, నవంబరు19, ప్రభాతవార్త:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పోరేటు పాఠశాలల్లో 50 ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్య దర్శి సైదులు, ఉపాధ్యక్షులు సిర్సవాడ చంద్ర శేఖర్, మణికుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మా, నేషనల్ కౌన్సి ల్ సభ్యులు దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్డ్‌కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు విన్నవించారు.

### ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి
### -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50శాతం ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్క్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్‌గౌడ్, నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరంఅధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్‌నగర్ డివి జన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పట్టించుకోండి

### కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం


కలెక్టరేట్ ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

**షాద్‌నగర్, నవంబరు 19, ప్రభాతవార్త :** వివిధ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ షాద్‌నగర్ పాత్రికేయులు బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు విజయవంతం చేశారు. రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తమ బిడ్డలకు పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.


పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

# దళారులను నమ్మి మోసపోవద్దు

### పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, నవంబరు19, ప్రభాతవార్త :** దళారులను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ రెవెన్యూ పరిధిలోని మార్కెట్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం సీసీఎల్ ద్వారా మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు అధ్యక్షతన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఎక్కడ నష్ట పోకుండా ఈ ప్రభుత్వం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల్లో పంటలను అమ్మి లాభాలను ఘడించాలని వారు అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుందన్నారు. అదే విదంగా ప్రైవేటు సంస్థలను అమ్ముకోకుండా ఉన్నప్పుడే ప్రతీ రైతు తన పంపటకు తగిన లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోనె ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి,, ముడి మ్యాల సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేష్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ పాండు గౌడ్, సర్పంచులు దావల్ గారి గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, సోషల్ మీడియా ఇంచార్జి తల్లారం మాణిక్యం, నాయకులు తదితరులు ఉన్నారు.


రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

# రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, నవంబరు19, ప్రభాతవార్త :** విస్తరణ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం అప్ప నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షి ంచారు ఈ సందర్భంగా రహదారి నాణ్యత, పని వేగం, కాంట్రాక్టర్ల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి, పనుల్లో మరింత వేగం తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ హైవే పూర్తికావడం వల్ల చేవెళ్ల, వికారాబాద్, తాండూర్, పరిగి పరిసర ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఊతం లభిస్తుందన్నారు. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, ముడి మ్యాల సహకార సంఘం వైస్ చైర్మన్ మల్లేష్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ పాండు గౌడ్, సర్పంచులు దావల్ గారి గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, సోషల్ మీడియా ఇంచార్జి తల్లారం మాణిక్యం,

# కాంగ్రెస్ హయాంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి


తూంకుంటలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వజ్రేష్ యాదవ్

**శామీర్‌పేట్, నవంబరు19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుదవారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో 87 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయంటే తూంకుంట మున్సిపాలిటీలో రహదారి సౌకర్యం, నీటి పారుదల వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల అభ్యర్ధన మేరకు ప్రతి కాలనీలో అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. మరిన్ని పనులు త్వరలోనే చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్‌టిఏ సభ్యులు భీమిడి జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మధుసూధన్‌రెడ్డి, రజిని, మూడుచింతలపల్లి, అలియాబాద్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, శ్రీనివాస్, రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, రామాలయం చైరనమన్ లక్ష్మీనారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తుంది

### ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి

**షాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం చేకూరుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎల్గొండగూడలో బిఆర్‌ఎస్ గ్రామ పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘునం దన్రెడ్డితో పాటు బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు 50 మంది నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

మధుసూధన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు దశల వారిగా అమలు చేస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మీ క్రింద 200 యూనిట్ల విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూందన్నారు. తెలంగాణ అభివృద్ధికి సీఎం రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, నాయకులు చేవెళ్ల స్వామి, ఖాజామియాపటేల్, అంజనేయులుగౌడ్, ప్రభాకర్ రెడ్డి, రాహుల్ గుప్తా, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సింహులు, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, రాఘవేందర్, సూర్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జాంగీర్, రమేష్, మహేష్, కిషోర్, నరేందర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాల ఎదగాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఎంపీపీఎస్ ఎల్గొండగూడ పాఠశాలను బుధవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఆయన పాఠశాలలో ఏర్పాటుచేసిన కంపోస్టపిట్, హార్వెస్టింగ్ పిట్, హరితహారం, ఎకో క్లబ్, హ్యాండ్ వాష్, టాయిలెట్స్, కిచెన్ గార్డెన్ తదితర మౌలిక వస్తువులను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి బాగుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. మంచి వాతావరణం లో పాఠశాల కొనసాగుతుందని, ఉపాధ్యాయులు గుణాత్మకమైన విద్యను అందిస్తున్నారని, మీరు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మూతపడే స్థాయి నుండి విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం చేసిన పాఠశాల ఉపాధ్యాయుడు మల్లేష్ గౌడ్ ను, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రతాప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, యాదయ్య, శ్రీనివాస్ చారి, రఘునందన్ రెడ్డి, వీర రెడ్డి, విట్టల రెడ్డి, మల్లా రెడ్డి, మురళి, శ్రీనివాస్, సతీష్, రవి మరియు గ్రామస్థులు, ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గౌడ్, ఉపాధ్యాయులు జేమ్స్,


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

# చేయూత పెన్షన్లపై అధికారులు, సిబ్బందికి అవగాహన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 19, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం చేయూత పెన్షన్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెర్ఫ్ పెన్షన్ విభాగానికి సంబంధించిన డైరెక్టర్ గోపాల్‌రావు అధికారులు, సిబ్బందికి పెన్షన్లపై శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, సెర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, డిఆర్‌డిఓ సాంబశివరావుతో పాటు జిహెచ్ఎంసి, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, డిపిఎం సెక్రెటరీ, పోస్టల్ శాఖ, టీజీ ఆన్‌లైన్ సిబ్బంది, బిల్‌కలెక్టర్లు, వార్డు అధికారులు, పెన్షన్ సిబ్బంది హాజరు అయ్యారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ వృద్ధాప్య, ఒంటరి మహిళ, వితంతువు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, బీడి కార్మికులు, బీడి టేకేదార్స్, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ వంటి పెన్షన్ అవగాహన కల్పించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో పెన్షన్ పొందుతున్న వారి సంఖ్య ఒక లక్షా 42 వేల 383 మంది లబ్దిదారులు రూ.34 కోట్ల 40 లక్షల 92 వేల ఆర్థిర సహాయం ప్రతినెలా పొందుతున్నారని తెలిపారు. ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం ద్వారా పెన్షన్ల పంపిణీ సజావుగా చేసేలా చూసుకోవాలి, ఆధార్ లింక్ సక్రమంగా చేసుకోవాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద చనిపోతే రూ. 20 వేలు ఇస్తారని తహశీల్దార్, మున్సిపాలిటీలో ధరఖాస్తు చేసుకుంటే బిపిఎల్ కుటుంబానికి ప్రయోజనం అందుతుందన్నారు. డిఆర్‌డిఓ సాంబశివరావు చేయూత పెన్షన్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.


అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా


బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

# బాల్యవివాహాలు నిర్మూలిద్దాం సిడిపిఒ ప్రవీణ

**మోమిన్‌పేట్, నవంబరు 19, ప్రభాతవార్త :** బాల్య వివాహాల నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిడిపిఒ ప్రవీణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డిడబ్ల్యు కృష్ణవేణి ఆదేశాల మేరకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ, బాల్యవివాహాలు నిర్మూలిద్దాం బాల బాలికల జీవితాన్ని ఆనందంగా కొనసాగిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రవితేజ, శారదా మాధురి దేవి, రవి ప్రసాద్, వరప్రసాద్ సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, వసంత, రేణుక, మమత, భాగ్య, ఆశ వర్కర్స్ స్వరూప సుకన్య సునీత తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ అవగాహన

**మోమిన్‌పేట్, నవంబరు 19, ప్రభాతవార్త :** మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ పై ఒక రోజు అవగాహన కార్యక్రమం మండల ఎటిఎం మధుకర్ అధ్యక్షతన మండల నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సిసిలు మరియు విఒఎలు, ఎం ఎస్ ఒం బిలు గ్రామ సంఘ విఒబిలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది. సిసిలు మరియు విఒఎలు మరియు ఈ కార్యక్రమానికి మండల ఎంపిడిఒ సృజన సాహితి, మరియు మండల విద్యాధికారి మల్లేశం, ఈ కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. ఎంపిడిఓ, ఎంఇఒ గార్లు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్నటువంటి వయోజ నులకు ఖచ్చితంగా విద్య అందించాలని అది మన కర్తవ్యంగా భావించాలని చెప్పడం జరిగింది. మరియు ఎంఈఓ మాట్లాడుతూ విటిలకు మా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోడుగా ఉంటూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది. మరియు సభ అధ్యక్షులు ఎపిఎం మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రభుత్వ ఉత్తర్వుల ౧ పాటిస్తూ ప్రతి గ్రామంలోని చురుకైన, వె నుకబడిన విద్యార్థులకు విద్య ను అందించాలని దానికి తగిన సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు సాగాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా లక్ష్మీ మరియు లావణ్య మరియు జిల్లా అబ్జర్వర్ గా అరవింద్ పాలుపంచుకోవడం జరిగింది.


మాట్లాడుతున్న ఎంపిడిఒ సృజన సాహితి


సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**దుద్యాల్, నవంబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన నల్ల మొగులప్పకు రూ.75వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు ను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవినాయక్ అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మొగులయ్య, పెంటప్ప, కోటేశ్వర్, రాములు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకోసం రోడ్డును పరిశీలించిన పరిగి సిఐ

**పూడూరు, నవంబరు 19, ప్రభాతవార్త :** హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకోసం బుధవారం పరిగి సిఐ శ్రీనివాస్‌రెడ్డి చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి, డిఈ నరేందర్‌లతో కలిసి మన్నెగూడ, రాకంచెర్ల తదితర గ్రామాల మీదుగా వెళ్లే ఎన్‌హెచ్163 రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారిపై ఉన్న మూల పలుపులతోపాటు గుంతలను గుర్తించి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యగా బోర్డులను ఏర్పాటు నివేదించారు. ప్రమాదాలు జరగే స్థానాల వద్ద స్పీడుబ్రేకర్లతో పాటు వాహన దారులకు కనిపించేవిధంగా సోలార్ బ్లింకర్లను, సోలార్ స్టడ్స్‌ను ఏర్పాటు చేసేవిధంగా, రోడ్డుపైకి వచ్చిన పొదలను తొలగించడం, డబుల్‌లైన్, సింగిల్‌లైన్, బ్రోకెన్‌లైన్‌లు స్పష్టంగా కనిపించే విధంగా సూచికల ఏర్పాటుకు తగుచర్యలకోసం నివేదికను తయారు చేశారు.


మన్నెగూడవద్ద హైద్రాబాద్-బీజాపూర్ హైవేరోడ్డుపై మలుపును పరిశీలిస్తున్న చెన్‌గోముల్ పోలీసులు

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### -- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 19, ప్రభాతవార్త :** అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సూచించారు. బుధవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిసెంబరు 1నుండి 9వరకు జరిగే ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. అప్పటివరకు గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. త్రాగునీటి విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామాలలో నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అధిక వర్షాల వల్ల రైతులు పంటలు పాడై తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని, పత్తి రైతులకు పత్తి విక్రయించే సమసయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద ఈ సంవత్సరం అన్ని గ్రామాల్లో నూతన గ్రామ పంచాయితీ భవనాలు, పాఠశాల పహారీలు, కిచెన్ షెడ్లు, టాయిలెట్లు, అంగన్‌వాడి భవనాలు, గోదాములు మంజూరు చేస్తామని, అందుకుగాను ప్రతిపాదనలు సిద్ధ చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. క్షేత్రస్థాయిలో పనులను అధికారులు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

**ఘట్‌కేసర్, నవంబరు 19, ప్రభాతవార్త:** కళాశాల భవనంపై నుంచి దూకిన ఓ నర్సింగ్ విద్యార్థిని తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. అంకుశాపూర్‌లోని ఓనర్సింగ్ కళాశాలలో ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని ఈనెల 6వ తేదీన భవనంపై నుంచి ఆత్మహత్యకు యత్నించగా తీవ్ర గాయాలు కావడంలో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. తనను ప్రేమపెళ్లి చేసుకుంటానని మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి మోసం చేశాడని మనస్థాపం చెందిన విద్యార్థిని కళాశాల భవనంపై దూకింది. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం మృతిచెందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# బిజెపి రూరల్ జిల్లా కార్యవర్గంలో ముగ్గురికి చోటు

### -ఘట్‌కేసర్ నాయకులకు పదవులు

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** భారతయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కార్యవర్గంలో ఘట్‌కేసర్ నుంచి ముగ్గురికి చోటు లభించింది. ఘట్‌కేసర్, పోచారం, రూరల్ మండలం నుంచి ఒక్కరు చొప్పన ముగ్గురిని జిల్లా కమిటీలో నియమించారు. ఈమేరకు జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు పోచారం మున్సిపల్ ఇస్మాయిల్‌ఖాన్‌గూడకు చెందిన గొంగళ్ల బాలేశ్, జిల్లా కార్యదర్శిగా ఘట్‌కేసర్ మున్సిపల్‌కు చెందిన విప్పర్ల హనుమాన్, జిల్లా మీడియా కన్వీనర్‌గా ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌కు చెందిన చలువాది ప్రవీణ్‌రావును నియమించారు.

# మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యవర్గం నియామకం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ప్రకటించారు. రాష్ట్రశాఖ అధ్యక్షులు ఎన్.రామచందర్‌రావు ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఎంపిక చేసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాటూరి ప్రభాకర్‌రెడ్డి, వంగారి హృదయ్‌కుమార్, గౌరారం జగన్‌గౌడ్, గంగాపురం శ్యాంసుందర్ శర్మ, సముద్రాల హంసరాణి, గొంగళ్ల బాలేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా అమరం మోహన్‌రెడ్డి, గొనె శ్రీనివాస్, బుద్ధవరం లక్ష్మి, జిల్లా కార్యదర్శులుగా మిర్యాటి జైపాల్‌రెడ్డి, సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి, బోడ శ్రీనివాస్‌రావు, విలాసాగర్ సుదర్శన్, విప్పర్ల హనుమాన్, మందాడి పద్మారెడ్డి, కోశాధికారిగా లవంగ శ్రీకాంత్, కార్యాలయ కార్యదర్శిగా గాలి సంపత్‌యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా రామిడి బాపిరెడ్డి, మీడియా కన్వీనర్‌గా చలువాది ప్రవీణ్‌రావు, ఐటి ఇంచార్జ్‌గా కుర్ర పుణ్యారాజులను నియమించారు.



ఆజయ్ జ్యువెలర్స్ దుకాణం ముందు నిరసన తెలుపుతున్న బాధితులు

## నగదు, బంగారంతో మార్వాడి పరార్

**దిక్కుతోచని స్థితిలో బాధితులు**

**కుల్కచర్ల,నవంబరు 19 ప్రభాతవార్త:** ప్రజలు నగలు తయారికి ఇచ్చిన పాత బంగారం, డబ్బులతో మార్వడి పరార్ అయిన ఘటన మండల కేంద్రంలోని చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని అయా గ్రామాలకు చెందిన వ్యక్తులు రాజస్థాన్‌కు చెందిన ఆజయ్ అనే వ్యక్తి కుల్కచర్ల మండల కేంద్రంలోని కొన్ని సంవత్సరాలు ఆజయ్ జ్యువెలర్స్ దుకాణం కొనసాగించాడు. ప్రజలను నమ్మించి సుమారు. రూ. రెండు కోట్ల నగదు వరకు మోసం చేసి పరారిలో ఉన్నాడని పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆజయ్ జ్యువెలర్స్ దుకాణం ముందు నిరసన తెలిపారు. పరారీలో ఉన్న ఆజయ్‌ను తీసుకు రావాలని తోటి మార్వాడీలను డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమం చేపడతామని అన్నారు.

## గోవధకి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బిజెపి అధ్యక్షుడు నానావత్ సురేశ్ నాయక్**

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 19, ప్రభాత వార్త:** ఇంటి ముందు ఉన్న ఆవులను చంపేందుకు యత్నించిన ఆగంతకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు నానావత్ సురేశ్ నాయక్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటన వివరాలు బాధితుడి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేశ్ నాయక్ అన్నోజిగూడలోని శ్రీ సాయి గణేశ్ ఎన్‌క్లేవ్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. సురేశ్ నాయక్‌కు నాలుగైదు పాడు ఆవులు ఉన్నాయి. వాటిని తన ఇంటి ముందు గల ఖాళీస్థలంలో కట్టేసి ఉంచాడు. ఈ నెల 18 వ తేది మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండున్నర గంటల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఇన్నోవా కార్లలో ఇంటి సమీపంలోకి వచ్చారు. కారులో నుండి గుర్తు తెలియని వ్యక్తులు దిగి ఆవుల దగ్గరకు వెళ్లి వాటికి ఎదో మత్తు మందు చల్లి వాటిని మచ్చిక చేసుకునేందుకు వాటి వంటిపై చేతులతో నిమురుతుండగా ఇంటి పై అంతస్తులో నిద్రిస్తున్న సురేశ్‌నాయక్ లేచి ఎదో అలికిడి అయ్యిందని బయటకు వచ్చి చూడగా ఆవుల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో వారిని ఎవడ్రా మీరుయని బెదిరించాడు. ఆగంతకులు కింద నుండే పౌరుషపదజాలంతో దూషించినట్లు తెలిపారు. ఆగంతకులపై ఇంటి పై అంతస్తు నుండే కుర్చీలతో విసిరికొట్టగా అక్కడి నుండి ఆగంతకులు పౌరుషపదజాలంతో నీ అంతుచూస్తామని బెదిరిస్తూ వెంట తెచ్చుకున్న రెండు ఇన్నోవాకార్లలో వెళ్లిపోయినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనను దూర్భాషాలాడటంతో పాటు ఆవులను చంపేందుకు యత్నించిన ఆగంతకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ బాధితుడు సురేశ్‌నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన పోచారం ఐటి కారిడార్ పోలీసులు విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

## పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ బదిలీ

**పెద్దేముల్, నవంబరు 19, ప్రభాతవార్త:** పెద్దేముల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వేణుకుమార్‌ను విఆర్‌కు, సిసిఎస్ వికారాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నపి. శంకర్‌ను పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తున్నట్లు జిల్లా ఎస్పి కే. నారాయన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వనభోజనాలతో ఐక్యత..స్నేహభావం..

**వైభవంగా కార్తీక వనభోజనాల సందడి**

**నందిగామ, నవంబరు 19, ప్రభాతవార్త:** కార్తీక మాసం వనభోజనాలతో ఐక్యత ,స్నేహ భావాలు


వనభోజనంలో పాల్గొన్న మిత్ర బృందం

పెంపొందుతాయని భావించిన నందిగామ శివాజీ, విక్టరీ క్లబ్, వివేకానంద, ప్రెస్ క్లబ్ మిత్రులు బుధవారం వనబోజన విందులో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. శివునికి అభిషేక పూజలు చేసిన అనంతరం బైపాస్ హైవే గార్డెన్ లో దైవ సమానమైన ఉసిరి చెట్టును తాకి వేడుకలు జరుపుకున్నారు. ఉత్సాహపూరిత వాతావరణం లో ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. తమ స్నేహం భూమి ఆకాశం, సూర్య చంద్రులు ఉన్నంతకాలం కలకాలం నిలిచి పోవాలని భగవంతుని వేడుకున్నారు. ఈ వేడుకల్లో ధార యాదయ్య, రమేష్ కన్న, సార రవి, సంతోష్ కుమార్, శ్రీహరి గౌడ్, వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సందీప్ రెడ్డి, చెన్నగళ్ల సందీప్, అగ్గి సూరి, ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు వజ్రం, షాద్నగర్ మధు తదితరులున్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబరు 19, ప్రభాతవార్త :** విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

మాట్లాడారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గ్రామస్థాయికి తీసుకుపోవాల్సిన భాద్యత పంచాయితీ కార్యదర్శులపై ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అన్నారు. అలాగే ఉపాధి హామీలో చేపడుతున్న పనులకు సంబంధించి ప్రణాళికలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, ఈసి లక్ష్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్‌కుమార్, కొండల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న వితరణ

**కేశంపేట మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు**

**కేశంపేట, నవంబరు 19, ప్రభాతవార్త :** అయ్యప్ప మాల ధారణ నిర్వహించిన భక్తులకు బుధవారం అన్న వితరణ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని కేశంపేట మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశంపేట మండల


అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు

కేంద్రంలో ధవళగిరి గుట్టపై అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న కుటీరంలో అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములకు నా జన్మదినం సందర్భంగా అన్న విస్తరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఆ అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పల్లె నర్సింగ్ రావు తన కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వాములకు అన్న వితరణ చేశారు, అనంతరం స్వాములు నరసింగరావు కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు ఇలా ప్రయాణం ఎలా..

**ధారూరు, నవంబరు 19 ప్రభాతవార్త:** మోకాళ్ల లోతు గుంతలు ఇలాంటి రోడ్ల మీద ప్రయాణం చేయాలంటే నరకాన్ని తలపిస్తుందని ప్రజలు వాపోతున్నారు. ధారూర్ మండల పరిధిలోని నాగారం నుంచి మోమిన్‌కలాన్ వెళ్ళే దారిలో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. మోమిన్ కుర్ద్ నుంచి మోమిన్‌కలాన్ గ్రామాల మధ్య చెట్లు ఏపుగా పెరిగి రోడ్లపైకి వచ్చాయి. ఆ రోడ్డుపై మలుపులు ఎక్కువ ఉండడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చూస్తున్నారు తప్ప రోడ్డు పక్కల ంచి ఆ చెట్ల పొదల ు తొలగించడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరగాయని, కనీసం ఎప్పుడైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుపై నుంచి చెట్ల పొదల ు తొలగించి, పెద్ద గుంతలలో మట్టి వేయాలని



స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంతి**

**ధారూరు, నవంబరు 19 ప్రభాతవార్త:** ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంతి అన్నారు. గురువారం ధారూర్ మండలంలోని మహిళా సమైక్య కేంద్రంలోని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, దీర్ఘకాలికంగా కంటి సమస్యతో బాధపడుతున్న వారికి బస్సులో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేసి అనంతరం తిరిగి బస్సులో ఇళ్లకు చేరుస్తారని తెలిపారు. దీనిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


డాక్టర్ శాంతి

## సిసి రోడ్డుకు శంకుస్థాపన


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల,నవంబరు 19 ప్రభాతవార్త:** ప్రజలు అవసరాలను దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగునంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం నుండిబస్టాండ్ మీదగా ఎంపిడిఓ కార్యాలయలం వరకు రూ.12.75 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఉమేష్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు బ్లాక్‌బి అధ్యక్షులు భరత్ కుమార్, పార్టీ మాజి అధ్యక్షులు పి. వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యూత్ అధ్యక్షులు జంగయ్య, సినియర్ నాయకులు కృష్ణరెడ్డి, వెంకటయ్య గౌడ్, గడం వెంకటయ్య, జలీల్, మోర వెంకటయ్య, శ్రీనివాస్, బాబు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ తన పాటలోనే అనునిత్యం జీవిస్తూ ఉంటారు

**సంతాపసభలో కనకమామిడి సన్ని, శ్రీధర్**

**మొయినాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** అందెశ్రీ సంతాప సభలో మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామానికి చెందిన యువకులు సన్ని, శ్రీధర్‌లు, పాశం యాదగిరితో పాటు కలిసి ఆయనకు నివాళులు అర్పించారు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ప్రముఖ కవి. గాయకులు అందెశ్రీ సంతాప సభ బుధవారం ఘట్‌కేసర్‌లోని అవుషాపూర్‌లో నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరి తోపాటు సన్ని, అడ్వికేట్ శ్రీధర్ అందెశ్రీ సంతాప సభలో పాల్గొని నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం కావడానికి తెలంగాణలోని ప్రతి పల్లెలో, పసి మనస్సు మొదలుకొని పాడెక్కే వయస్సు వరకు ఆయన రచించిన జయ జయహే



తెలంగాణ పాట యావత్ తెలంగాణను ఉలికిపడేలా చేసి, తెలంగాణ ప్రజల్లో ఎంతో దైర్యం ఇవ్వడమే కాకుండా తెలంగాణ ఎలా ఉండాలో ఆయన పాటలో రాష్ట్రం రాకముందే రచించారు, తెలంగాణ ప్రజలను నాలుగు కోట్ల మందిని తట్టిలేపిన పాట ఈనాటికి తెలంగాణ ప్రజలు మరవబోరని ఆయన పాటలోనే అందెశ్రీ అనునిత్యం జీవిస్తు ఉంటారన్నారు, ఆయన హఠాత్తు మరణం తెలంగాణ ప్రజలకు తీరనిలోటని గుర్తుచేశారు.


మల్లేపల్లి గ్రామస్తులతో ఎస్ఐ వసంత్

## ప్రతి గ్రామములో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

**దోమ ఎస్ఐ వసంత్‌జాదవ్**

**దోమ, నవంబరు 19, ప్రభాతవార్త :** దోమ మండలములోని ప్రతి గ్రామములో సిసి కెమెరాలు ఏర్పాటుకోసం గ్రామస్తులు కృషి చేయాలని దోమ ఎస్ఐ వసంత్‌జాదవ్ అన్నారు. బుధవారం నాడు దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామములో గ్రామస్తులందరు కలిసి సిసి కెమెరాలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామములో గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకొని సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు .గ్రామములో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామానికి రక్షణ కవచంగా ఉంటుందని అన్నారు. గ్రామానికి కొత్తవారు ఎవ్వరు వచ్చినా ఎవ్వరు వెళ్ళుతున్నా సమాచారాన్ని తెలుసుకోని దొంగతనాలను, అసాంఘిక కార్యాకలాపాలను నివారించవచ్చని తెలిపారు. మల్లేపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మండలములోని అన్ని గ్రామాలప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిసి కెమెరాల ద్వారా దొంగలను తొందరగా తెలుసుకొని కేసును త్వరితగతిన పూర్తి చేయవచ్చని అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు కోసం ప్రయత్నించిన వ్యక్తులను శాలువాలతో సన్మానించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**కీసర,నవంబరు 19, ప్రభాతవార్త :** ఫీడర్ నిర్వహణ కారణం వల్ల కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కీసర మండల విద్యుత్ ఏఈ మురళీకృష్ణ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు గురువారం కీసర సబ్‌స్టేషన్ నుండి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కుందన్‌పల్లి, వర్ధన పాఠశాల, వికలాంగుల కాలనీ, గోదుమకుంట, ఏజిఎల్‌లలో కరెంటు ఉండదని తెలిపారు. రాంపల్లి నుండి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 11 కెవి ఆర్‌టిసి కాలనీ ఫీడర్ ప్రాంతాలు ఆర్‌టిసి కాలనీ, క్రిష్ణ నగర్, ఎల్మోట్ కాలనీ, శ్రీనివాస నగర్ కాలనీ, రిక్వెల్ ఫోర్డ్ స్కూల్, పిసిఆర్ కాలనీ, మధురనగర్ కాలనీ, ఓయు కాలనీ, ప్రరుతి కాలనీ, హెవెన్ డౌన్, టిపిఎస్ పుష్ప, ప్రజయ్ సాయి కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## యోగాతో.. ఆరోగ్యం.. ఆనందం

**యోగా గురువుకు సన్మానం**

**నందిగామ, నవంబరు 19, ప్రభాతవార్త :** యోగ వల్ల ఆరోగ్యం.. ఆనందంతో పాటు మానసిక ఉల్లాసం, పొందవచ్చని షాద్నగర్ ప్రముఖ యోగా గురువు సోమ శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో యోగ ప్రారంభమై నెలరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లెల్ల బాల్ రెడ్డి, ఈట గణేష్ లు యోగ గురువును సన్మానించారు. ఈ సందర్భంగా యోగ గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగ మానసిక ప్రశాంతత కోసమే అని, ధ్యానంతో పాటు దైవ చింతన, దేశభక్తి అలవర్చుకోవాలని సూచించారు. నందిగామలో నడుపుతున్న శిక్షణ శిబిరానికి పెద్ద ఎత్తున స్పందన రావడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సోమ సూరి, చాకలి నరసింహులు, బి కృష్ణ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, ఎర్ర శ్రీను, వేదం, వంపు శ్రీనివాసరెడ్డి, రవికుమార్, మొద్దు నర్సింలు, పిట్టల కృష్ణ, కావలి రాజు, మారుతి, కావలి వెంకటేష్ తదితరులు ఉన్నారు.


నందిగామలో యోగ గురువు శ్రీనివాస్‌ను సన్మానించిన నాయకులు


యువతకు యోగా శిక్షణ ఇస్తున్న శ్రీనివాస్

## ప్రజల భద్రతే మా ప్రాధాన్యం

**ప్రయాణికుల భద్రత కోసం తిమ్మాపూర్ స్టేషన్‌లో పోలీసుల తనిఖీ**

**-డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన**


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**కొత్తూరు, నవంబరు 19, ప్రభాతవార్త:** కొత్తూరు మున్సిపల్ పరిధిలోని తిమ్మాపూర్ రైల్వే స్టేషన్లో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా కొత్తూరు పోలీసులు మంగళవారం సాయంత్రం వేళల్లో భారీ స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బందితో కలిసి తిమ్మాపూర్ రైల్వేస్టేషన్‌లో ఆకస్మికతనిఖీలలో ప్రయాణికుల బ్యాగులను పరిశీలించి, అనుమానస్పద వస్తువులకోసం క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం కొత్తూరు మండలం పరిది లోని తీగాపూర్‌లో ఎసిపి శ్రీకాంత్ గౌడ్, ఇన్స్పెక్టర్ నర్సయ్యతో కలిసి కమ్యూనిటీ పోలీసింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మత్తు పదార్థాల వినియోగం ప్రమాదాలు, డ్రగ్స్ అక్రమ రవాణా పై జాగ్రత్తలు మరియు సైబర్ నేరాలు నివారించుకునే విధానాలు గురించి అవగాహన కల్పించారు. ప్రజల భద్రత, నేరాల నిర్మూలన దిశగా ఇటువంటి కార్యక్రమాలు తరచుగా కొనసాగుతాయని వారు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి అప్పగింత

**కోట్‌పల్లి, నవంబరు 19, ప్రభాతవార్త:** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన రాచిరెడ్డి, తన వీఓ సెల్‌ఫోన్‌ను పోయిందని కోట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అదే విధంగా ఎన్నారం గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ కుడా తన వీఓ సెల్‌ఫోన్ పోయిందని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై శైలజ సిఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేసి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేసి బుధవారం నాడు బాధితులకు అప్పగించడం జరిగిందని అమె పేర్కొన్నారు.




## తోర్మామిడి గ్రామంలో బాల్య వివాహాలపై కళాజాత ప్రదర్శన

**కోట్‌పల్లి, నవంబరు 19, ప్రభాతవార్త:** బంట్వారం మండల పరిధిలోని తోర్మామిడి గ్రామంలో బుధవారం నాడు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజార్ ధనలక్ష్మి మాట్లాడుతూ. చిన్నతనంలో బాలికలకు బాల్య వివాహలు చేయడం వల్ల జరిగే ఆనర్ధాలను కళాకారులు తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. బాల్య వివాహలను నిర్మూలిద్దాం...బాలికల జీవితాన్ని అనందమాయంగా మారుదాం అంటూ పాటల ద్వారా వివరించడ జరిగిందన్నారు. చిన్నతనంలో పెళ్ళిలు జరిపితే చట్ట పరమైన చర్యలు ఉంటాయని అమె పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కళాకారులు చిరంజీవి, రవితేజ, శారధ, మాధురిదేవి, రవిప్రసాద్, వరప్రసాద్, అంగన్‌వాడీ టీచార్లు మాధవి, మరియా, రాజ్యలక్ష్మి, లలిత, తదితరులు పాల్గొన్నారు.


బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం, ఐసీడీఎస్ సూపర్‌వైజార్ ధనలక్ష్మి

## ప్రమాదాల నివారణకు చర్యలు

**పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి**

**పరిగి, నవంబరు 19, ప్రభాతవార్త:** పరిగి పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని , అత్యధికంగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తిస్తున్నామని పరిగి సి.ఐ. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..బుదవారం పరిగి సి.ఐ. శ్రీనివాస్ రెడ్డి ,ఎస్.ఐ. మోహన్ కృష్ణ , నేషనల్ హైవే నెం.163 డిఈఈ నరేందర్, జెఈఈ సురేందర్ లు కలిసి పరిగి పోలీస్ స్టేషన్ పరిదిలోగల యాక్సిడెంట్స్ (బ్లాక్ స్పాట్స్) జరిగే ప్రదేశాలలో సందర్శించారు.. ఆ ప్రదేశాలలో ప్రమాదాలను నివారించుటకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయించామని, త్వరలో పలు మరమ్మతులను చేయాలని అధికారులకు సూచించామని సి.ఐ తెలిపారు .



పరిగి పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న పోలీసులు

## ఢిల్లీ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించండి

**నందిగామ బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకుల డిమాండ్**

**నందిగామ, నవంబరు 19, ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బాంబు పేలుళ్లకు పాల్పడి అమాయక ప్రజలను పోట్టన పెట్టుకున్న పాపీస్తాన్(పాకిస్తాన్) ఉగ్రవాదులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని నందిగామ మండల బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు బి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాశం వెంకటేష్ గౌడ్ లు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ల ముసుగులో విష ప్రయోగాలకు తెరలేపి దేశాన్ని సర్వనాశనం చేసే యోచనలో ఉన్న ముస్లిం డాక్టర్ల ఆసుపత్రులకు హిందువులు వెళ్లి వైద్యం చేసుకోవాలంటేనే వణుకు పుడుతుందని, స్నేహితుల నటిస్తూ అనుసరిస్తున్న వ్యూహ, ప్రతివ్యూహాలపై సందేహాలు వెలువెత్తుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న హిందువులు ముస్లిం హస్పిటల్లను సంప్రదించొద్దని వారు హితువు పలికారు. భారతదేశంలో పట్టిన ప్రతి భారతీయుడు ఓ సైనికుల మారి పాకిస్తాన్ ఉగ్రవాదుల అరాచకాలపై ఉక్కు పాదం మోపాలని వారు పిలుపునిచ్చారు.


బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు

## ఆలయ నిర్మాణానికి గోవర్ధన్‌రెడ్డి భారీ విరాళం

**షాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** మండలంలోని మల్లారెడ్డిగూడెం నిర్మించ తలపెట్టిలింగమూర్తి గుడి పున: నిర్మాణంకోసం అమీర్పేట గోవర్ధన్ రెడ్డి రూ.1 లక్ష భారీ విరాళాన్ని అందజేశారు ఈ సందర్భంగా బుధవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు నగదును అందజేసి మాట్లాడారు ఆలయ పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని మరింత మంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. ఒక లక్ష రూపాయలను గుడి కమిటీ సభ్యులకు అందజేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న అమీర్పేట గోవర్ధన్ రెడ్డి